# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శనివారం 01, జులై 2023 — 8 పేజీలు




## పారదర్శకంగా ఓటరు జాబితాకు చర్యలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

పార దర్శకమైన ఓటరు జాబితాను రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి బి.స్రవంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 47 వేల ఎకరాల భూములకు... పట్టాలు

- గిరిజనులపై పెట్టిన పోడు భూముల కేసులను రద్దు చేస్తాము
- పోడు పట్టాలకు రైతుబంధు
- గిరిజన తండాల్లో త్రీఫేస్ విద్యుత్
- సీఎం ప్రత్యేక నిధి నుంచి రెండు నియోజకవర్గాలకు 25 కోట్ల చొప్పున మంజూరు
- జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షలు

-పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

-అలరించిన ధూమ్‌ధామ్


వివరాలు 2 లో..






సాయి చంద్‌కు ఘన నివాళులు

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు




2లో...


- ▸▸ సామాన్యులకు అందుబాటులో లేని ధరలు
- ▸▸ తగ్గిన ఉత్పత్తి - తప్పని తిప్పలు
- ▸▸ ధరలను నియంత్రించాలంటున్న జనం

ఆదిలాబాద్, ప్రభాతవార్త :

నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల భారంగా పరిణమించి ఒక వైపు జనం నానా అవస్థలు పడుతుంటే మరో వైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవు. ఉల్లిగడ్డలు పక్కన పెడితే మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. రోజు వారీ కూలీల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసే పరిస్థితులు కనిపించడం లేదు. పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీల ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ఆందోళనకు గురి చేస్తుంది.

# నేడే గ్రూప్-4 పరీక్ష
## అన్ని ఏర్పాట్లు పూర్తి


2 లో..




జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-4 పరీక్షను జిల్లాలో జూలై 1వ తేది శనివారం రోజు జరుగనుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. ఈ పరీక్షకు నిర్మల్‌లో 31, ఖానాపూర్‌లో 6, భైంసాలో 17 కేంద్రాల చొప్పన మొత్తం 54 పరీక్ష కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ పరీక్షకు మొత్తం 15,475 మంది అభ్యర్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలో రెండు పేపర్‌లు ఉంటాయని, మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్ పేపర్, రెండవ పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్రటేరియట్ ఎబిలిటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# నేడే గ్రూప్-4 పరీక్ష అన్ని ఏర్పాట్లు పూర్తి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-4 పరీక్షను జిల్లాలో జులై 1వ తేది శనివారం రోజు జరుగనుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. ఈ పరీక్షకు నిర్మల్‌లో 31, ఖానాపూర్‌లో 6, భైంసాలో 17 కేంద్రాల చొప్పున మొత్తం 54 పరీక్ష కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ పరీక్షకు మొత్తం 15,475 మంది అభ్యర్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలో రెండు పేపర్‌లు ఉంటాయని, మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్ పేపర్, రెండవ పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెక్రెటేరియట్ ఎబిలిటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని తెలియజేశారు. ప్రతీ పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని, ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులనఉ పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని, సాంకేతికపరమైన సమస్యలు రాకుండా టెక్నికల్ డిపార్ట్‌మెంట్



బాధ్యతలు అప్పగించామని ఆయన తెలిపారు. ప్రశ్నపత్రాలను భద్రపర్చడం, తిరిగి సెంటర్లకు తరలించే క్రమంలో భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడంతో పాటు 300 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణకు 54 సెంటర్లకు గాను 54 మంది చీఫ్ సూపరిండెంట్‌లు, 54 మంది లైజన్ అధికారులు, 810 మంది ఇన్విజిలేటర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి తప్పులు చేయకుండా అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. తనిఖీల సమయంలో అభ్యర్థులు బెల్టులు మొదల గునవి తీయాలని, అనంతరం పెట్టుకోవాలని సూచిం చారు. హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం గుర్తించిన ఫోటో గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, పాన్, ఓటరు ఐడి, ఎంప్లాయ్ వీటిలో ఏదైనా ఒకదానిని అభ్య ర్థులు తమవెంట తీసుకు రావాలన్నారు. లభ్యర్థులు తీసుకువచ్చిన ఫోటో గుర్తింపు కార్డు హాల్ టికెట్‌లోని సంతకాలు నామి నల్ రోల్‌లో పెట్టిన సంతకా లతో సరిపోవాలని స్పష్టం చేశారు. ఒకవేళ హాల్‌టికెట్‌పై ఫోటో రాకపోతే అభ్యర్థులు తమ మూడు ఫోటోగ్రాఫ్‌లపై గజిటెడ్ అధికారి సంతకం చేయించి తీసుకు రావాలని తెలియ జేశారు. సెల్‌ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, క్యాలి క్యులేటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అలాగే ఎటువంటి ఆభరణాలను ధరించి రావద్దని ఆయన తెలిపారు. అభ్యర్థులు షూస్ వేసుకోవద్దని, చెప్పులు మాత్రమే ధరించి పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. బ్లూ లేదా బ్లాక్ పేన్‌తో మాత్రమే హాజరుకావాలన్నారు. ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాయకుండా ఉండేందుకు అభ్యర్థుల వేలిముద్రలు తీసు కుంటారని తెలిపారు. అభ్యర్థుల చేతికి గోరిం టాకు, మెహెంది పెట్టుకుంటే వేలిముద్రలు పడే అవకాశం తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. గ్రూప్ 4 పరీక్ష కోసం ఆర్టీసీ వారు ప్రత్యే కంగా బస్సులు నడుపుతున్నారని తెలియ జేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చిగురుమామిడి మాల సంఘం అధ్యక్షుడిగా బొలుమల్ల రవీందర్

### అభినందించి, సన్మానించిన జడ్పీటీసీ గీకురు రవీందర్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి గ్రామ మాల కుల సంఘం నూతన అధ్యక్షుడిగా శుక్రవారం రోజున జరిగిన ఎన్నికల్లో బొలుమల్ల రవీందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గీకురు రవీందర్ నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందించారు. వారు మాట్లాడుతూ కుల సంఘాల నాయకులు కులాల సమిష్టి ప్రయోజనాల కోసం పాటుపడాలని, తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సబ్బండ కులాలు, సకల జనుల పాత్ర అమోఘమైందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని కులాలకు కుల సంఘ భవనాల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోటు మల్లారెడ్డి, కొప్పుల ప్రసాద్, బీస కనుకయ్య, రాకం అనిల్, మ్యాదరి పోచయ్య, బొలుమల్ల జానయ్య, రాగుల ధర్మేందర్, బొలుమల్ల రాజయ్య, మాశం సదికుమార్, పాశం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 47 వేల ఎకరాల భూములకు పట్టాలు

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** బంగారు తెలంగాణయే తమ ప్రభేత్వ లక్ష్యమని, దేశానికే తలమానికంగా తెలంగాణ రాష్ట్రమని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక సభలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని కొమరభీం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్పను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటు చేసిన కొట్నాక భీమ్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలో 25 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించి ఎస్.పి.సురేష్ కుమార్‌ను చాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, డి.జి.పి అంజన్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన నూతన కలెక్టరేట్ భవనంలో



నిర్వహించిన సర్వమత పూజలు, ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలెక్టర్ చాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాల విభజనతో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకొని ఎంతో అభివృద్ధి సాధించమని అనేక సంస్కరణలతో ప్రజా సంక్షేమంలో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్ని సమీకృత కలెక్టరేట్ భవనం ద్వారా



ఒకే చోట అందిస్తున్నామని, 52.2 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లాలో నిర్మించుకున్న సమీకృత కలెక్టరేట్‌ను రాష్ట్రంలో 22వ సమీకృత కలెక్టరేట్ భవనంగా ప్రారంభించుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను జిల్లాలోని ప్రతి లబ్ధిదారుడికి అందించడంలో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా చేపట్టిన సకల జనుల సమ్మెలో అప్పటి ప్రభుత్వ బెదిరింపులను పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం ప్రగతి నివేదన సభలో సీఎం కెసిఆర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు మనకు కొత్త జిల్లాలు ఏర్పాడ్డయని దీనిలో భాగంగానే కొమురం భీం జిల్లా ఏర్పాటు జరిగిందని పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలు ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జిల్లాలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు జరిగిందని, ఇంటింటికి తాగునీరు అందడంతో పాటు వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కాగజ్‌నగర్ పట్టణంలో ఐటిఐ కళాశాలను, సిర్పూర్ నియోజకవర్గంలో నాగమ్మ చెరువును అభివృద్ధి చేసి ఆ ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, కౌటాల నుంచి వార్ధా వంతెన నిర్మాణంకు 75 కోట్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి జిల్లాలోని రెండు నియోజకవర్గాల అభివృద్ధికి 25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 335 గ్రామపంచాయతీల వృద్ధికి 10 లక్షల చొప్పున ప్రత్యేక నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన గడ్డపైనే గిరిజనులకు 47 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు పొందిన గిరిజనులకు రైతుబంధును అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గిరిజన తండాల్లో వ్యవసాయ అభివృద్ధి కోసం వారి పోలాల్లో త్రీఫేస్ కరెంటును అందించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో పోడు భూముల పై ఉన్న కేసులను ఎత్తివేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ధరణిని తొలగించాలంటూ ఆందోళన చేస్తున్నారని, ఒకవేళ ధరణిని తొలగిస్తే మళ్లీ గతంలో ఉన్న సమస్యలు తలెత్తుతాయని, అధికారులకు లంచాలు ఇవ్వాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సమస్యను అధిగమించి ఇస్తున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రైతులు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నామని, రైతు బంధు రైతుల ఖాతాలో పడితే టీం అని మెసేజ్ వస్తుందన్నారు. వచ్చిన డబ్బులతో రైతులు యూరియా, విత్తనాలను కొనుగోలు చూసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని కోరుతున్నట్లు వెల్లడించారు. వరద నది వద్ద ఉన్న బ్యారేజ్ కింద ఉన్న 85 వేల ఎకరాలకు



సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయి చంద్ పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన పలువురు నాయకులకు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, జెడ్పీ ఛైర్పన్ కోవలక్ష్మీ, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు కోనేరు కోనప్ప, జోగు రామన్న, రేఖ శ్యామ్ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, రాథోడ్ బాబు రావు, విట్టల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు పురాణం సతీష్, లక్ష్మణ రావు, భీమ్ మనవడు సోనే రావు, మాజీ ఎంపీ నాగేష్, జిల్లాలోని జెట్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథం బీజేపీ నినాదం.. అభివృద్ధి నినాదం బీజేపీ విధానం

**- మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





అభివృద్ధి పథం బీజేపీ నినాదం అని, అభివృద్ధి నినాదం బీజేపీ విధానం అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాలనలో చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ నరేంద్రమోడీకి బీజేపీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీది అభివృద్ధి నినాదం అని, 9 ఏళ్లలో దేశంలో రైల్వేలు, రోడ్డు నిర్మాణాలు, విమానాలు, దేవాలయాలు, విద్యాలయాలు, హాస్పిటల్‌తో పాటుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు, స్వయం ఉపాధి అవకాశాలు, నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం, వ్యాపార విస్తరణ కోసం ముద్ర రుణాలు, కరోనా కష్టకాలం నుంచి ఇప్పటి వరకు ఉచిత రేషన్ అందిస్తు, ఉచిత వ్యాక్సిన్ లాంటి అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచంలో దేశాన్ని అత్యున్నత స్థానంలో ఉంచారని, మోడీ హయాంలో దేశం ఎంతో ముందుకు వెళ్లిందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నవంబర్ 2019లో వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా చూపిన ఖాళీలకు, ఆన్‌లైన్ పరీక్ష వ్రాసి, అర్హత సాధించిన అభ్యర్థులకు సమగ్ర శిక్ష, ఎంఆర్సీ లలో గల వివిధ పోస్టులకు పూర్తి కాంట్రాక్టు పద్దతిలో నియామకం జరపడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష ఎంఆర్సీ లలో గల ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సిస్టం అనలిస్టులు, అసిస్టెంట్ ప్రోగ్రామర్లు, ఐఈఆర్సీలకు గల ఖాళీలకు 2019 నవంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి, డిసెంబర్‌లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఆన్‌లైన్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, అర్హత పొందిన అభ్యర్థులకు ప్రస్తుతం నిర్మల్ జిల్లాలో గల ఖాళీలకు రోస్టర్ కం మెరిట్ ఆధారంగా పూర్తి కాంట్రాక్టు పద్దతిలో నియామకం జరపడానికి విద్యాశాఖ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## బలవంతంగా బీఆర్ఎస్ పార్టీలో చేర్చడం సరికాదు

**- మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ నాయకులు గులాబీ కండువా కప్పడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే , బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఎంపిటిసి లక్ష్మణ్ తిరిగి బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి కాషాయ కండువావేసి ఆహ్వానించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేసి అనైతిక రాజకీయాలకు పాల్పడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపె విలాస్, నాయకులు రాం శంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, భూమయ్య, రంజిత్, అయిండ్ల మధు, సుంకరి శ్రీకాంత్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త :



టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడు కోనరావుపేట మండలం మానాల గ్రామానికి చెందిన గ్రామ సుంకరిగా పోలీసులు గుర్తించారు. పట్టణ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మేరా బూత్ సబ్సే మజ్బూత్

కడెం, ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామంలో మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం ఇంచార్జి పడాల రాజేష్ ఆధ్వర్యంలో బూత్ 177 అధ్యక్షులు మాదాసు రాజేందర్, ప్రధాన కార్యదర్శి కడారి విజయ్ కుమార్, బూత్ 178 అధ్యక్షులు కుర్ర భరత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చింత రమేష్ బూత్ 179, అధ్యక్షులు కుమ్మరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కోల అనిల్‌తో పాటు అన్ని బూత్‌ల కమిటీలను పూర్తిస్థాయిలో నియమించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కడెం మండల అధ్యక్షులు ధర్మాజీ కిష్టయ్య, ప్రధాన కార్యదర్శులు తలారి రాజేందర్, మందపెల్లి రమేష్, స్వల్ప కాలిక విస్తారక్ రావాల శ్రీధర్, బీజేవైఎం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మల స్వామి, ఉపాధ్యక్షులు గజ్జెల శేఖర్, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, గాద్దు మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బీటీ రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ట్యాంక్ బండ్ నుంచి భర్కత్ పుర వరకు బీటీ రోడ్డు ఏర్పాటు కొరకు శుక్రవారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అధికారులతో కలిసి ట్యాంక్‌బండ్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే జిల్లా ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను కూడా పర్యవేక్షించారు. మంత్రి సహకారంతో పట్టణ అభివృద్ధి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. కమీషనర్ సివి ఎన్ రాజు, ఈఈ గంగాధర్, పబ్లిక్ హెల్త్ జాదవ్ సంతోష్, ఎఈ హరి భూవన్, సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంగ్వాపేట్ ఉప సర్పంచ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజు వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ చిన్నయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువావేసి పార్టీలోకి హ్వానించారు. ఈ సందర్భంగా పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, సామాన్య ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చిన్నయ్య కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారన్నారు. నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి మరింత తోడ్పాటు అవుతుందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్‌లో గెలువడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబడి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీజేపీ మోర్చా మండల అధ్యక్షునిగా హైమద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షునిగా ఎండి హైమద్‌ను ఏకగ్రీవంగా శుక్రవారం రోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అతను తెలిపారు. అధ్యక్షునిగా ఎన్నికైన హైమద్‌ను బీజేపీ నాయకులు అభినందించారు. శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శైలేశ్వర్, సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి హరీష్, జిల్లా నాయకులు ఉంగరాల రాజు, మండ మల్లేష్, ఎక్స్ సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ నరేందర్, అనిల్, రామస్వామి, ఉదయ్, సాగర్, నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ విభాగంలో ఫిమేల్ జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహించి, శుక్రవారం పదవీ విరమణ పొందిన మర్రి శంకరమ్మకు జీఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం ఎ.మనోహార్ హాజరై మర్రి శంకరమ్మకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రి శంకరమ్మ 32 సంవత్సరాల 10 నెలలు సెక్యూరిటీ విభాగంలో మహిళా ఉద్యోగిగా మంచి పేరు సంపాదించుకొని పదవీ విరమణ పొందడం శుభ పరిణామమని, పదవీ విరమణ అనంతరం శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఫైనాన్స్ మేనేజర్ ధనలక్ష్మి భాయ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పాల్గొన్నారు.

# గ్లోబల్ వార్మింగ్, స్వచ్చత పక్వాడ ముగింపు కార్యక్రమంలో జీయం

మందమర్రి, ప్రభాతవార్త





శుక్రవారం స్వచ్చత పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని మందమర్రి జీయం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరిఆయ జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి ప్రసంగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని గనులు, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్‌ను వాడటం నిషేధించాలని ప్రపంచాన్ని ప్రస్తుతం పీడిస్తున్నది వాతావరణం కాలుష్యంమేనని గ్లోబల్ వార్మింగ్‌తో అన్ని దేశాల ప్రజలు సతమతమవుతున్నారని కాబట్టి అందరూ ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండటంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని గనులు డిపార్ట్‌మెంట్‌లలో, కాలనీలలో స్వచ్చత పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి అభినందనలు తెలియజేశారు. అనంతరం సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. స్వచ్చత పక్వాడ కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సి.ఈ.ఆర్ క్లబ్ ఏరియాలో నిర్వహించిన స్వచ్చత పక్వాడ కార్యక్రమంలో సేవా సమితి మహిళలు పర్యావరణ పరిశుభ్రత అనే నాటక ప్రదర్శన గాను బహుమతులను అందజేశారు. అనంతరం జీయం ఆఫీస్ ఆవరణలో జనరల్ మేనేజర్‌తో పాటుగా జీయం ఆఫీస్ ఉద్యోగులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మహిళలతో క లిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్.వో.టు.జి.యం రాజేశ్వర్ రెడ్డి, ఏ.ఐ.టి.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, టిబిజికెఎస్ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, పర్యావరణ అధికారి ప్రభాకర్, జీయం ఆఫీస్ ఉన్నత అధికారులు, జీయం ఆఫీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ఉద్యోగులు భాగస్వాములు కావాలి

**-శ్రీరాంపూర్ జీయం**
**బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ఉద్యోగులు భాగస్వాములు కావాలని శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5గని ప్రాంగణంలోని బలరాం వనంలో శుక్రవారం స్వచ్చత పక్వాడా భాగంగా హరితహారం కార్యక్రమం చేపట్టి అధికారులు, ఉద్యోగులు 200 మొక్కలు నాటారు. ఏరియా జీయం సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా లక్షలాది మొక్కలు నాటే యజ్ఞం కొనసాగుతుం దన్నారు. ఆర్కే-5గని ప్రాంగ ణంలో రెండు హెక్టార్ల స్థలాన్ని చదును చేసి, పండ్ల మొక్కలతో బలరాం వనంగా సుందరంగా తీర్చిదిద్దడం అభినందనీ యమన్నారు. మొక్కలు నాట డం ద్వారా పచ్చదనం పెంపొందు తుందని, పక్షులు, కోతులకు ఆహారం అందించే సదుద్దేశంతో పండ్ల మొక్కలు నాటడం ద్వారా బలరాం వనం అందరికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. స్వచ్చత పక్వాడ, హరితహారంలో శ్రీరాంపూర్ ఏరియా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏజెంట్ ఏవి రెడ్డి, మాలోత్ రాముడు, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డీజీఎం(ఈ అండ్ ఎం) చంద్రశేఖర్ రెడ్డి, డీవై సీఎంవో రమేష్ బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీదర్ రావు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, క్వాలిటి మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ లా ఆఫీసర్ ప్రభందిత, ఆర్కే-5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, అధికారులు, యూనియన్‌ల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్కే న్యూటెక్ గని పై హరితహారం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిలో హరితహారం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్కే-7గనుల గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా హాజరై ఆర్కే-ర్యూటెక్ గని ఎస్ఓఎం ఇ.స్వామిరాజు, ఆర్కే-7 గని మేనేజర్ సాయి ప్రసాద్‌లతో కలిసి మొక్కలు నాటారు. భవిష్యత్తులో మానవ మనుగడ కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచితే జన సంచారంలో కోతుల బెడద తగ్గుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో హరితహారం ప్రారంభించిన తర్వాత సింగరేణి సీఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు కంపెనీ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్టు గుర్తు చేశారు. ఇందులో ఉద్యోగులందరూ భాగస్వాములై మొక్కలు నాటుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ఉద్యోగులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఇంజనీర్ రాజా రవి చరణ్, ఆర్కే-న్యూటెక్ గని రక్షణాధికారి కొట్టె రమేష్, సంక్షేమాధికారి పాల్ సృజన్, ఫిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, ఏరియా చర్చల ప్రతినిధి బుస్స రమేష్, ఫిట్ ఇంజనీర్ రాజగోపాలాచారి, ఇంజనీర్ కృష్ణ, జేవో స్టాన్లీ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## కేకే ఓసిపి గనిని సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజ్

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియాలోని కేకే ఓసిపి గనిని చీఫ్ సెక్యూరిటి ఆఫీసర్ (కార్పొరేట్) శశిధర్ రాజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కేకే ఓసిపిలోని సీసీ కెమెరాలు, డీజిల్ పాయింట్, కేబుల్ స్క్రాప్ యార్డ్, బేస్ వర్క్‌షాప్, స్టోర్‌లను పరిశీలించారు. అక్కడున్నటువంటి సెక్యూరిటీ విధివిధానాలను తెలుసుకొని తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, జూనియర్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య, జమిదార్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు

మందమర్రి, ప్రభాతవార్త





శుక్రవారం మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్‌లో ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌కు 80 క్వార్టర్స్ ప్రకటించగా 102 మంది ఉద్యోగులు దరఖాస్తూ చేసుకోగా సీనియార్టీ ప్రకారం 50 మంది ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వో.టు.జియం రాజేశ్వర్ రెడ్డి, డిజియం(ఐ.ఈ.డి) రాజన్న, ఏజెంట్ రాందాస్, సీనియర్ పివో.ఎండి.ఆసిఫ్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ వోఎస్ రాయలింగు, పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ బెల్లంపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాలులో లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి, 2023-2024 లయనిస్టిక్ ఇయర్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా రత్నం తిరుపతి రెడ్డి, సెక్రటరిగా దాసరి అరుణసుందరి, ట్రెజరర్‌గా ఇందారపు రాజన్నను ఎన్నుకోవడం జరిగింది. వీరిచే డిస్ట్రిక్ సెకండ్ వైస్ గవర్నర్ లయన్ సింహరాజు కొదండ రాములు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ గవర్నర్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ దుద్దిల్ల నారాయణ రావు, డిస్ట్రిక్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లయన్ కట్కూరి సత్యనారాయణ, రీజనల్ చైర్మన్ లయన్ చెవిటి సుదర్శన్, జోన్ చైర్మన్ లయన్ దేవులపల్లి రాజయ్య, ప్రోగ్రాం చైర్మన్ లయన్ పి.మహేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం కోచైర్మన్ లయన్ ఈ.ఏ.విన్సెంట్, సీనియర్ లయన్స్ నర్సింగం, బి.యాదగిరి, కేశవరావు, రాజారావు, గోపాలకృష్ణ, బాస్కర్, ఇతర లయన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రియురాలి మోజులో పడి భార్యను హతమార్చిన భర్తకు జీవితఖైదు

**కుభీర్, ప్రభాతవార్త :**

కుభీర్ మండలంలోని గాలిసింగ్ తాండ గ్రామానికి చెందిన నేరస్థుడైన రాథోడ్ మనీష్, మృతురాలు రాథోడ్ మీరాబాయి ఇద్దరికి 2012లో పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. వీరి ఊరు గాలిసింగ్ తాండలో వ్యవసాయ పనులు దొరకకపోవడంతో నేరస్థుడు తన మొదటి భార్యతో భైంసాలోని కుంటాల రాజలింగు వద్ద వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ ఉండేవారు. ఈ క్రమంలో నేరస్థుడుకి భైంసాలోని పాండ్రి గల్లికి చెందిన ఆమెతో పరిచయమై అది వారి మధ్య ప్రేమగా మారి వీరు ఇద్దరు అప్పుడప్పుడు కలుసుకునేవారు. ఆ క్రమంలో వీరు ఇద్దరు నేరస్తుని భార్య మీరాబాయికి తెలియకుండానే భైంసా నుంచి నిజామాబాద్‌కు పారిపోయారు. వీరి ఇద్దరు ప్రేమికులు పారిపోయిన విషయం తెలుసుకున్న మీరాబాయి తన ఇద్దరు పిల్లలను తీసుకుని అత్త మామల దగ్గరికి గాలిసింగ్ తాండాకు వెళ్లిపోయి ఉండగా కొద్ది రోజుల తర్వాత ఇద్దరు ప్రేమికులు మీరాబాయి ఉంటున్న ఇంటికి రాగా, ఈ విషయంపై గొడవలు జరుగగా గ్రామపంచాయతీలో పంచాయతీ నిర్వహించి ఇద్దరు భార్యలతో ఒకే ఇంట్లో ఉండాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. మళ్లీ కొద్ది రోజుల తర్వాత మళ్లీ మళ్లీ గొడవలు పడేవారు. ప్రియురాలు, ప్రియుడు మనీష్‌లు పథకం ప్రకారం తాము సుఖంగా ఉండడం కోసం మనీష్ మీరాబాయి అనారోగ్యంగా ఉండడాన్ని అదునుగా భావించి మీరాబాయి గొంతును పిసికి చంపేసి తన ప్రియురాలితో పారిపోయాడు. ఈ విషయమై మృతురాలి తండ్రి జాదవ్ దత్తురాం కుభీర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. అప్పటి ఎస్సై కె.రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన నిమిత్తం సీఐ ప్రవీన్ కుమార్ భైంసా రూరల్ పరిశోధన చేసిన అనంతరం నేరస్థులను అరెస్ట్‌చేసి చార్జీషీటును కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్‌రావు 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులు చెప్పిన సాక్షం కోర్టులో రుజువు కావడంతో నిర్మల్ జిల్లా న్యాయమూర్తి కర్ణ కుమార్ నింధితుడు రాథోడ్ మనీష్‌కు జీవిత కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు 1000 రూపాయల జరినామా విధించినట్లు తీర్పు వెల్లడించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం పున: ప్రారంభం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు మరియు బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ - డాక్టర్ అనిత ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వస్తున్నామని అందులో భాగంగా ఉచిత కంటి శిబిరం పున: ప్రారంభిస్తున్నట్లు లయన్ డాక్టర్ కొత్తపల్లి అనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతీ మంగళవారం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండలం, భూపాలపట్నం గ్రామ శివారులో పొలం పనులకు వెళ్లిన రైతు టాకిరే బిక్కు ప్రమాదశాత్తు పిడుగుపడి మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ కోరళ్ల కృష్ణారెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఓబీసి ఛైర్మన్ , రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కో ఆర్డినేటర్ దాసరి వెంకటేష్, సిర్పూర్ మండల నాయకులు ఫాహద్ అహ్మద్, చిలివేరి శ్రీను పాల్గొన్నారు.

## యువ గాయకుడు సాయిచంద్ మృతి తీరని లోటు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తెలంగాణ యువ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ గుండె పోటుతో మృతిచెందడం తీరని లోటని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిన్న వయస్సులోనే తన గళంతో తెలంగాణ ఉధ్యమంలో అందరిని కదలించిన గొప్ప గాయకుడని అన్నారు, తెలంగాణ ప్రజలు మంచి గాయకుడిని కొల్పొయిందని విచారం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అహ్మద్, రాయకులు సురేందర్‌రెడ్డి, కొమిరిశెట్లి లక్ష్మన్, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజరాం, గంద్యాడపు రాజు, పిట్ల శ్రీమతి, దేవేందర్, స్వామిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో గోరింటాకు సంబరాలు

**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**





ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో గురువారం మహిళలు ఆనందోత్సవాలతో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితిగా వస్తుందని, ఆరోగ్యానికి ఎంతో మేలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల మమత, మల్లీశ్వరి, మంజుల, అరుణ, ఝాన్సి, పద్మ,శారద, అనూష, మహిళలు పాల్గొన్నారు.

## బీజేపి, బీఎస్పి నేతల ముందస్తు అరెస్టు

**బెజ్జూర్ ,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం బీజేపి నేతలు మరియు బీఎస్పి నేతలను ఎస్ఐ వెంకటేష్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సీఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో ఆయా పార్టీల నేతలను ముందుస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు ఆయా పార్టీల నేతలు తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీఎస్పి జిల్లా ఇంచార్జి సోయం చిన్నయ్య, మండల అధ్యక్షులు ఆత్రం సాయన్న, ఇస్తారి మరియు బీజేపి మండల అధ్యక్షుడు జాడి దిగంబర్, ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కుమ్మరి, తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడె భీమేష్ ఉన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం

**నస్పూర్, ప్రభాతవార్త**




శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కుమారస్వామి శంకరయ్యలను గని ఎస్ఓఎం ఇ.స్వామి రాజు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్కే-న్యూటెక్ గని ఎస్ఓంఎం ఇ.స్వామి రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు కంపెనీకి చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ తదుపరి జీవితాన్ని కుటగుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, సీనియర్ సంక్షమాధికారి పాల్ సృజన్, తొబొగాకాసం ఫిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, ఫిట్ ఇంజనీర్ రాజగోపాలాచారి, ఇంజనీర్ కృష్ణ, అండర్ మేనేజర్ సాత్విక్, ఏరియా చర్చల ప్రతినిధి బుస్స రమేష్, కిషన్ రావు, ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఉపప్రధాన కార్యదర్శి కె. భద్రయ్య, కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ముందస్తు అరెస్టు

**కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సీఎం కేసిఆర్ జిల్లా కేంద్రానికి రానున్న




సందర్భంగా మాలీ కులస్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చుటకు మాలీ కుస్థులకు పోడు భూములకు హక్కు పత్రాల కొరకు విన్నవించేందుకు సిద్ధమవుతున్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావుని శుక్రవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## శుభోదయం పాఠశాలలో మెన్స్ డే కార్యక్రమం నిర్వహణ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వర్షం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. వర్షంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, ఇంచార్జి లావణ్య, పద్మశ్రీ వాణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహా స్వామి ఆలయ అభివృద్ధికి పెద్దపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు 30వేల రూపాయల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాత వెంకటేశ్వర్ రావుకు ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఇనగంటి ప్రేమలతోపాటు ఆలయ డైరెక్టర్లు, నాయకులు ఇనగంటి రామారావు, ఇనగంటి భాస్కర్ రావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సాన రామక్రిష్ణా రెడ్డి, బొల్లపల్లి శంకర్ గౌడ్, గడప క్రిష్ణమూర్తి, ముత్యాల దామోదర్, వైనాల రాజు తదితరులున్నారు.

# వడ్డీ వ్యాపారం...చిట్టీల నిర్వహణపై పోలీసుల దృష్టి

- జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు
- కోట్లాది రూపాయల చెక్కులు స్వాధీనం
- వ్యాపారులను విచారిస్తున్న పోలీసులు

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త :**
వడ్డీ వ్యాపారం...చిట్టీల నిర్వహకులపై పోలీసులు దాడులు చేయడం జిల్లాలో కలకలం రేపాయి. నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం, చిట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ఈ దాడుల్లో కోట్లాది రూపాయల చెక్కులను పలు డాక్కుమెంట్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో పోలీసులు వడ్డీ వ్యాపారం చేస్తోన్న వ్యాపారులు, చిట్టీల దందా నిర్వహిస్తున్న నిర్వహకుల ఇండ్లపై దాడులు నిర్వహించి పలువురు వ్యాపారులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇటీవల గత కొన్ని రోజులుగా చిట్‌పండ్, వడ్డీ వ్యాపారులపై పలు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆద్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. ఒకే రోజు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో సిఐ, ఎస్ఐ స్థాయిల అధికారుల ఆద్వర్యంలో ఈ దాడులు జరిగాయి. పోలీసుల దాడులతో వడ్డీ, చిట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారుల్లో అందోళన మొదలైంది. ఎలాంటి అనుమతులు లేకుండ వడ్డీ వ్యాపారం, చిట్టీలు నడిపిస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో కొంత మంది పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. దీంతో ఎస్పీ అఖిల్ మహజన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. జిల్లా ఎస్పీగా బాద్యతలు చేపట్టిన రోజునుంచే ఎస్పీ అఖిల్ మహజన్ అక్రమార్కులపై కొరడా జళిపిస్తున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, గంజాయి అమ్మకాలు తదితర వాటిపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో బాగంగానే వడ్డీ, చిట్‌ఫండ్ వ్యాపారుల ఇండ్లపై ఆకస్మికంగా మెరుపు దాడులు నిర్వహించి కోట్లాది రూపాయల విలువ చేసే చెక్కులను పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిసింది. అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి బాధితులను ఇబ్బందులకు గురి చేయడం, చిట్టీల పేరుతో మోసాలు చేయడం జరుగుతున్నాయి. దీంతో వ్యాపారులను అదుపులోకి తీసుకుని పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. మొత్తంమీద జిల్లా వ్యాప్తంగా వడ్డీ, చిట్టీల మాఫియాపై పోలీసుల దాడులు చేయడం మాత్రం కలకలం సృష్టిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టారీత్య చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం రోజున మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 2020 నుండి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధిహామీ పథకం 2వ విడతలో భాగంగా సామాజిక తనిఖీ నివేదికలో మండలంలోని గ్రామాల వారిగా రికవరీ వివరాలను సంబదిత అధికారులకు తెలియజేశారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య అద్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి పిడి శ్రీధర్, అడిషనల్ డిఆర్‌డిఓ కే.సత్యనారాయణ, అంబర్స్ మ్యాన్ శరత్ కుమార్, డివిఓ కొమురయ్య, క్యూసి ఉపెందర్, ఎంపీడీఓ ఇనుముల రమేష్, నరెందర్, ఎస్ఆర్‌పి భగవత్, ఏపిఓ లక్ష్మణ్, రమేష్, సర్పంచులు, సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆసిఫాబాద్ పర్యటనలో భాగంగా ముందస్తుగా శుక్రవారం ఉదయం కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం మధ్యాహ్నం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా పలువరు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, పర్యటనల సందర్భంగా అరెస్టులు చేయడం ఎందుకని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య, చిలుక సతీష్, కల్వల శ్రీనివాస్, కుమార్, కిషోర్, దున్నపోతుల రాజయ్య, చింతల రాజు, పెగడ పరుశ రాములు, నోముల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి నర్సింగ రావు (55) విద్యుత్ షాక్ గురై శుక్రవారం మృతి చెందాడు. గ్రామంలోని శివారులోని మానేరు వద్ద తన పంట పొలానికి నీరు పట్టేందుకు వ్యవసాయ విద్యుత్ మోటార్‌కు మరమ్మత్తులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ట్రాన్స్‌కో ఎఇ హనుమ దాస్ చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

రామగిరి-ప్రభాతవార్త




జూన్ 30 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సంధర్భంగా జీఎం ఆఫీస్ పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీఎం ఆర్జీ 3 ఎన్.సుధాకర్ రావు, జీఎం ఏపిఏ కె.వెంకటేశ్వర్లు పాల్గొని వారు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో పర్యావరణం విధ్వంసం జరుగుతుందని, దీనికి ప్రపంచంలోని జనాభ మొత్తం భాధ్యులమె అన్నారు. గ్రామాలలో సైతం అందమైన భవనాలు కడుతున్నారు కాని ఇంటి పరిసరాలలో చెట్లను పెంచడం లేదన్నారు. అందువలనే ఆరుద్ర కార్తెలో కురువాల్సిన వర్షాలు కురవట్లేదని, తొలి ఏకాదశికి చేపట్టవల్సిన పొలం పనులు మొదలవ్వట్లేదని అన్నారు. దీనికి పరిష్కారం ప్రతీ ఒక్కరు మొక్కను నాటి సంరక్షించడం మాత్రమే అని వేరే పనుల ద్వారా పర్యావరణాన్ని రక్షించలేమని కాబట్టే ప్రభుత్వం, మన కంపెనీ ఎక్కువ మొక్కలను నాటి సంరక్షిస్తుందన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకోని మన ఇంటి పరిసరాలలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం అధికారులు, కార్మికనాయకులు, ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు.

## శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా
- తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కె.వరంధన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని పారుపల్లి పంచాయతీ పరిధిలో గల శాత్రాజుపల్లి గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేయడాన్ని వారు ఖండించారు. టేకుమట్ల మండలంలో శాత్రాజుపల్లి గ్రామాన్ని విలీనం చేస్తే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని యథావిధిగా ముత్తారం మండలంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, నాయకులు చొప్పరి సంపత్, ఎడవేన సంపత్, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, మైనారిటీ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బొల్లెని బుచ్చం రావు, సుధాటి సంపత్ రావు, మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, పీక శంకర్, ఆకోజు అశోక్, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**
చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రవిశంకర్‌కు తీర్ధ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, స్ధానాచార్యులు కపిందర్, సూపరిండెంట్ సునీల్‌తో పాటు ఆలయ ధర్మకర్తలు సురేందర్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సిఎం కెసిఆర్ కరీంనగర్ నుంచి బయలు దేరి ఆసిఫాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం రామగుండం బిజెపి నాయకులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, నాయకులు జక్కుల నరహరి, బాషబోయిన వాసు, అందె రాజ్‌కుమార్, బుంగ మహేష్, చక్రవర్తి తదితరులున్నారు. ప్రతీ సారి ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనల సందర్భంగా ప్రతిపక్షాల నాయకులను అరెస్ట్ చేయడం, నిర్బంధించడం ఏమిటని, ఇది అప్రజా స్వామికమని నాయకులు అన్నారు. ప్రజలు వీట న్నింటిని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన చైర్‌పర్సన్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
ఉద్యోగరీత్యా పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులు చందనం భూమయ్య, జనార్దన్, నయీమ్, రవీదర్, అంజయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అభినందించి సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడారు. ఉద్యోగరీత్యా వీరు చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, కౌన్సిలర్ సంతోష్‌బాబు, సెస్ మాజీ డైరెక్టర్ రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల భారంగా పరిణమించి ఒక వైపు జనం నానా అవస్థలు పడుతుంటే మరో వైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవు. ఉల్లిగడ్డలు పక్కన పెడితే మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. రోజు వారీ కూలీల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసే పరిస్థితులు కనిపించడం లేదు. పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీల ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, కాకరకాయ, క్యాప్సికం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు పెరిగాయి. కిలో మిర్చి రూ. 120 నుండి 150 వరకు, బీన్స్ రూ. 120 నుండి 160, టమాట రూ. 100, చిక్కుడు కాయలు రూ. 70 నుండి 100 ధర పలుకుతుంది. మిగిలిన కూరగాయలు కూడా కిలో రూ. 50 నుండి 80 వరకు చేరింది. ఒక్క బంగాళాదుంప మాత్రం కిలో రూ. 30 నుండి 35 వరకు ధర పలుకుతుంది. అల్లం కిలో ధర రూ. 300 చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ధరలు రిటైల్ మార్కెట్‌లో విపరీతంగా పెరిగాయి. రైతుబజార్లలో కొంత మేరకు ధరలు తక్కువగా



ఉన్నప్పటికీ రిటైల్ దుకాణాల్లో మాత్రం ధరలు అందుబాటులో లేవు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేసుకోక తప్పడం లేదు. కూరగాయల పంటలు ఆశించిన స్థాయిలో సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగి ఈ క్రమంలో ధరలు కూడా పెరిగాయి. వాతావరణం అనుకూలించక నిర్దేశించిన ఎకరాల్లో కూరగాయలు సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ ఏడాది వేసవిలో అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల వానకు సాగు చేసిన కూరగాయల పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్య ంగా ఏప్రిల్, మే మాసాల్లో రెండు, మూడు పర్యాయాలు అకాల వర్షాలు, వడగండ్ల వానలు వచ్చిన సంగతి తెలిసిందే. వేలాది ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు భగ్గుమంటు న్నాయి. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న రా ష్ట్రాల నుండి సైతం దిగుమతి చేసుకునే పరిస్థితులు అనుకూలంగా లేవు. ఉత్పత్తి తగ్గి వినియోగం పెరగడ ంతో ధరలు కూడా పెరగక తప్పడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కూరగాయలకు దూరం కాక తప్పదు. తక్కువ ధరకు వచ్చే ఆలుగడ్డ వంటి కూరగాయలతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు కూరగాయల ధరల పెరుగు దల భారమైంది. తమకు ప్రభుత్వం చెల్లించే బిల్లులు పెరిగిన కూరగాయల ధరలను పోల్చుకుంటే మద్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించ లేమంటున్నారు. అప్పుల పాలు కాక తప్పదని వాపోతున్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టళ్లలో కూడా టెండర్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కూరగాయల ధరలు పెరగడంతో నష్టం వస్తుందని టెండర్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏటా కూరగాయల పంటల సాగు తగ్గుతుంది. ఒక వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెరగడం, అధికంగా శ్రమ పడాల్సి రావడం తదితర కారణాలు మరో వైపు వెంటాడుతుండడంతో రైతులు ముందుకు రావడం లేదు. కూరగాయల సాగు పట్ల ఉత్సాహం చూపడం లేదు. ఆరుగాలం కష్టించి కూరగాయల పంటలు సాగు చేయగా తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుంది. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ఇబ ్బందుల దృష్ట్యా కూరగాయల ధరలను అదుపు చేయడంలో పాలకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బండి సంజయ్‌ని కలిసిన పవార్ రామారావు పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ని శుక్రవారం రోజు ముథోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు కాసేపు ఏకాంతంగా ముథోల్ నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతాపార్టీ సంస్థాగత స్థితిగతులను, నియోజకవర్గ సమస్యలను చర్చించడం జరిగింది. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో అధికార బీఆర్‌ఎస్ పార్టీ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముథోల్ నియోజకవర్గంలో ఖచ్చితంగా భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ క్రమంలో పార్టీ ఎదుగుదలకు అవసరమైన అన్నివిధాల సహాయ సహకారాలన్నీ తన అండదండలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. ఈ భేటీలో వారితోపాటు జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎంకు విశేష స్పందన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్ర మానికి విశేష స్పందన లభించిందని, సుమారు 15 మంది ప్రయాణీకులు వారి వారి సూచనలు, సల హాలు ఇచ్చారని నిర్మల్ డిపో మేనేజర్ ఎన్.సాయన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాద్ వెళ్లే బస్సులు డాబాల దగ్గర కాకుండా ఉడిపి హోటల్ దగ్గర ఆపాలని, ఉదయం 4 గంటలకు జూబ్లీ వరకే బస్సు వెళ్తుందని, దానిని హైదరాబాద్ వరకు పొడగించాలని పలువురు తెలిపారని అన్నారు. అలాగే స్వర్ణ రూట్‌లో ఇంకా బస్సులు పెంచాలని, సముందర్‌పెల్లికి నైట్‌హాల్ట్ బస్సు నడపాలని, సిర్గాపూర్ వద్ద ఎక్స్‌ప్రెస్ హాల్ట్ పెట్టాలని, చింతలచాందకు ఉదయం 7 గంటలకు బస్ సౌకర్యం కావాలని, నిర్మల్ ముథోల్‌కఉ వయా అబ్దుల్లాపూర్, బస్ నడపాలని పలువురు డయల్ యువర్ డిఎంలో ఫోన్ ద్వారా వివరించారని పేర్కొన్నారు. ఇందుకు తాము సానుకూలంగా ఉన్నామని తెలిపారు. త్వరలో ప్రయాణీకులు కోరినట్లుగానే బస్సులు నడుపుతామని హామీనిచ్చారు.

## రమేష్ బాబు సేవలు వెలకట్టలేనివి

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో 35 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఏరియా ఇంజనీర్ జి.రమేష్ బాబు సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం జీయం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రమేష్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధిలో నరసింహ రావు చేసిన కృషి అమోఘమని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజియం ఫైనాన్స్ మురళీధర్, డీజీయంలు అరవిందరావు, చిరంజీవులు, శివరావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, క్వాలిటీ మేనేజర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్, సీనియర్ పిఓ పి.కాంతరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

లక్షెట్టిపేట ప్రభాతవార్త



లక్షెట్టిపేట పట్టణంలో శనివారం నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షకు అధికారులు పూర్తి ఏర్పాట్లను సిద్దం చేశారు. పట్టణంలో మొత్తం 12 కేంద్రాలలో 3936 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పరీక్ష కేంద్రాల రూట్ ఆఫీసర్లు తెలియజేశారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం సిద్దం చేశారు. శుక్రవారం రోజున పరీక్ష కేంద్రాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు అందజేశారు. ఉదయం 10గంటలకి మొదటి పరీక్ష ప్రారంభమవుతుంది. అదేవిధంగా మధ్యాహ్నం 8గంటల నుండి 9.45 నిమిషాలలోపు పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలని రెండో పరీక్షకు మధ్యాహ్నం 2.15 నిమిషాలలోపు అనుమతి ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభానికి ముందు 15 నిమిషాల ముందు మెయిన్ గేట్ క్లోజ్ చేయడం జరుగుతుంది. పరీక్ష రాసే అభ్యర్థులు ఒరిజినల్ హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు పొందిన ఫోటో ఐడి తీసుకురావాలని తెలియజేశారు.

## పారదర్శకంగా ఓటరు జాబితాకు చర్యలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి బి.స్రవంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో నిర్మల్ ఆర్డీవో స్రవంతి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ద్వారా వచ్చిన జాబితాలో ఉన్నటువంటి ఆరు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇంటిని తనిఖీచేసి వాటిలో ఏవైనా ఇంటి నెంబర్‌లో మార్పులు ఉంటే సరిచేయడం జరుగుతుందని, అలాగే బూత్‌లెవల్ అధికారులు అన్ని గ్రామ పట్టణాలలో ఇంటింటా సర్వే చేపట్టడం జరుగుతుందని సర్వేలో ఓటరు లిస్టులో ఏమైన తప్పిదాలు ఉన్న అలాగే కొత్త ఓటరు నమోదు కాకున్నా, ఫారం 6 ద్వారా నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. అలాగే ఓటరు జాబితానఉ తప్పులు, పొరపాట్లు లేకుండా పారదర్శకంగా తయారుచేయుటకు అన్నివిధాలుగా సహకరించాలని కోరారు. సమావేశానికి నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయి పోటీలు

నేరడిగొండ, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో గల వివిధ క్రీడ పాఠశాలలో నాలుగవ తరగతి, ఐదవ తరగతిలో విద్యార్థులను చేర్చుకునేందుక మండల స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 3న స్థానిక ఉన్నత పాఠశాల నేరడిగొండ ఆవరణలోని తొమ్మిది క్రీడాంశాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి భూమారెడ్డి తెలిపారు. ఎనిమిది నుంచి తొమ్మిది సంవత్సరాలు గల విద్యార్థులు 4వ తరగతికి అదేవిధంగా 9 నుంచి సంవత్సరాలు గల విద్యార్థులు 5వ తరగతికి ప్రవేశం పొందుటకు అర్హులు. మండల స్థాయి నుంచి మొదటి స్థానంలో నిలిచిన పది మంది బాలికలు, పది మంది బాలురు జిల్లా స్థాయికి ఎంపిక కాబడతారు. ఈనెల 3న ఉదయం 10గంటలకు జడ్పీఎస్ఎస్ నేరడిగొండలో హాజరు కావాలని ఎంఈఓ భూమారెడ్డి తెలిపారు.